రూ.56 లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

టిడిపి బాపట్ల అభ్యర్థి నరేంద్రవర్మకు చెందిన రొయ్యల కంపెనీ (రాయల్ మెరైన్ ప్రయివేట్ లిమిటెడ్) కంటైనర్‌లోని రూ.56 లక్షల నగదును చీరాల పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు..భీమవరం నుంచి నిజాంపట్నం మీదుగా చీరాల మండలం, కావూరివారిపాలెం వద్ద ఉన్న రొయ్యల కంపెనీకి భారీ ఎత్తున నగదు వస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. రొయ్యల కంపెనీ వద్ద ఆ కంటైనర్‌ను పోలీసులు తనిఖీ చేశారు. రూ.56 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌కు సదరు నగదును పోలీసులు అప్పజెప్పారు. తమ కంపెనీ జీతాల కోసం సదరు నగదు తెప్పించడం జరిగిందని కంపెనీ యాజమాన్యం పేర్కొంది. సరైన ఆధారాలు లేకపోవడంతో ఆ సొమ్మును ట్రెజరీలో జమ చేస్తామని డిఎస్‌పి బేతపూడి ప్రసాద్ తెలిపారు.

తిరుమల నడకదారిలో చిరుత సంచారం

- ట్రాప్ కెమెరాల్లో రికార్డు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల నడకదారి సమీపంలో మరోసారి చిరుత, ఎలుగుబంటి సంచారం తీవ్ర కలకలం సృష్టించింది. మెట్ల మార్గానికి సమీపంలో చిరుతతో పాటు ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నడకదారికి సుమారు 150 మీటర్ల దూరంలోనే చిరుత, ఎలుగుబంటి సంచరిస్తున్న దృశ్యాలు ట్రాప్ కెమెరాల్లో రికార్డయ్యాయి. గత రెండు రోజులుగా రాత్రి సమయాల్లో ఇవి సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు యాత్రికులను రాత్రి సమయాల్లో గుంపులు గుంపులుగా వెళ్లేందుకు మాత్రమే అనుమతి ఇస్తున్నారు.

గుండ్లకమ్మ డ్యామ్‌లో మొసలి

- మత్స్యకారుల వలకు చిక్కిన వైనం

ప్రజాశక్తి-మద్దిపాడు (ప్రకాశం జిల్లా)

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండల పరిధిలోని మల్లవరం గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో చేపల వలలో మొసలి కనిపించడం కలకలం రేపింది. అన్నంగి గ్రామానికి చెందిన మత్స్యకారుడు అనిల్.. బుధవారం రాత్రి రిజర్వాయర్‌లో చేపలు పట్టేందుకు వలవేసి వెళ్లారు. గురువారం ఆ వలను తీసుకునేందుకు వెళ్లగా అందులో మొసలి చిక్కుకొని.. చనిపోయి ఉంది. ఫారెస్ట్, మత్స్యశాఖ అధికారులు మొసలిని పరిశీలించారు. మృతదేహాన్ని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శశిభూషణ్ స్వాధీనం చేసుకున్నారు.

ఆరు ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- వెల్లడించిన టాస్క్ ఫోర్స్ ఎస్‌పి, డిఎస్‌పి

ప్రజాశక్తి- మంగళం (తిరుపతి)

తిరుపతి మంగళం పరిధి తిమ్మినాయుడుపాలెం సమీపంలో ఆరు ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తున్న దోస్త్ లగేజీ వాహనం, మోటారు సైకిల్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక స్మగ్లర్‌ను అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ ఎస్‌పి పి శ్రీనివాస్, డిఎస్‌పి చెంచుబాబు తెలిపిన వివరాల మేరకు.. ఆర్ఐ (రిజర్వు) సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ సురేష్ బాబు బృందం బుధవారం మంగళం భూపాల్ కాలనీల మీదుగా తిమ్మినాయుడు పాలెం ఆటవీప్రాంతంలో కూంబింగ్ నిర్వహించారు. గురువారం బయోట్రిమ్ వద్ద లగేజీ వాహనంలో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. వాహనాన్ని పోలీసులు చుట్టుముట్టగా అక్కడున్న వ్యక్తులు పారిపోయే ప్రయత్నం చేశారు. అందులో ఓ వ్యక్తిని పట్టుకున్నారు. నిందితుడు చిత్తూరు రూరల్ తుమ్మందపాలెంకు చెందిన పవన్ (23)గా గుర్తించారు. ఈ దుంగలను తమిళనాడులోని తిరుత్తని మీదుగా కర్ణాటకలోని హోస్కోటకు తరలిస్తున్నామని నిందితుడు తెలిపాడు. దుంగలు, వాహనాలు స్వాధీనం చేసుకుని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌లో కేసు దర్యాప్తు చేస్తున్నామని సిఐ శ్రీనివాసులు తెలిపారు.

ప్యాంట్రీకార్‌పై దుష్ప్రచారం

- బిజెపి అభ్యర్థులందరూ చంద్రబాబు మనుషులే
- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలకు అన్ని అనుమతులూ వున్న ప్యాంట్రీకార్‌పై అనుమానాలు రేకెత్తించేలా మాట్లాడటం టిడిపికి అలవాటేనని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. పెన్షన్ వయోపరిమితిని 50 ఏళ్లకు తగ్గించడం, రూ.4 వేలు చంద్రబాబు ఇస్తామనడం అంతా అబద్ధమని అన్నారు. సిఎం కార్యాలయానికి వచ్చిన కంటెయినర్ ముఖ్యమంత్రి పర్యటనల కోసం ఎపిఎస్ఆర్‌టిసి నుంచి నిబంధనల మేరకు లీజుకు తీసుకున్నామన్నారు. ఈ ప్యాంట్రీ కార్‌కు ఇసి అనుమతి కూడా వుందని తెలిపారు. చంద్రబాబు, లోకేష్ ట్విట్టర్‌ను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. బిజెపితో పొత్తుల కోసం ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలను చేసిన అంశాన్ని రాష్ట్ర ప్రజలు ఎవరూ మర్చిపోలేదన్నారు. కేసుల నుంచి బయటపడేందుకే బిజెపి దగ్గర సాగిలపడ్డారని విమర్శించారు. నరసాపురం పార్లమెంటు సీటు మినహా బిజెపిలో ఉన్న చంద్రబాబు మనుషులకే టికెట్లు ఇచ్చారని అన్నారు. బిజెపిలో వున్న టిడిపి ఏజెంట్లు ఇప్పుడు బిజెపిని నడిపిస్తున్నారని విమర్శించారు.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

- నేటి నుంచి అందుబాటులోకి కొత్త యాప్
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నీటి ఎద్దడి అధికంగా గల ప్రాంతాలు, ఆవాసాలకు ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై జలవనరులు, పంచాయతీరాజ్, పట్టణ మంచినీటి సరఫరా విభాగాల అధికారులతో గురువారం ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి కోసం సరఫరా చేసే నీటిని వాహనాలు, ఇళ్లు శుభ్రపరుచుకోవటం, గార్డెన్లకు ఉపయోగించటం చేయకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు నీటిని పొదుపుగా వాడటంపై అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. జలవనరులు, వంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ.. 17 జిల్లాల్లో తాగునీటి సమస్యను అధిగమించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాపై ప్రత్యేక యాప్‌ను రూపొందించామని, శుక్రవారం నుంచి ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నామని ప్రకటించారు. గ్రామాల్లో పనిచేసే ఇంజినీరింగ్ అసిస్టెంట్స్.. నీటి సరఫరా డిమాండ్‌ను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే, ప్రభుత్వం ఆమోదం తెలిపి, ట్యాంకర్ల ద్వారా సంబంధిత ప్రాంతాలకు పంపుతుందని శశిభూషణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిడిఎంఎ శ్రీకేశ్ బాలాజీరావు, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, కెవివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణా, గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం

రాష్ట్రంలో మద్యం అక్రమ రవాణా, గంజాయి సాగు, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయదారులపై ఉక్కుపాదం మోపాలని సిఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో ఎక్సైజ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో, పోలీస్‌శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరిహద్దు రాష్ట్రాల డిజిపిలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. సరిహద్దు రాష్ట్రాల చెక్కు పోస్టుల్లో నిఘాను మరింత పటిష్టం చేయాలన్నారు. ఎస్ఇబి కమిషనరు ఎం రవిప్రకాశ్ మాట్లాడుతూ.. 90 శాతం గంజాయి ఒడిశా నుంచి రవాణా అవుతోందని గుర్తించినట్లు పేర్కొన్నారు. గంజాయి కేసులకు సంబంధించి రాష్ట్రంలో 35 మందిని కీలక వ్యక్తులుగా గుర్తించి, వారిలో 25 మందిని అరెస్టు చేశామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమాళి అమలులోకి వచ్చాక రాష్ట్రంలో ఇప్పటి వరకూ రూ.4.38 కోట్ల అక్రమ మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నామన్నారు. సమావేశంలో ఎక్సైజ్‌శాఖ కమిషనరు వివేక్ యాదవ్, అదనపు కమిషనరు దేవ కుమార్, ఎపి బేవరేజస్ కార్పొరేషన్ ఎమ్‌డి వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి హయాంలో అభివృద్ధి శూన్యం

- 'నిజం గెలవాలి' యాత్రలో భువనేశ్వరి

ప్రజాశక్తి - యంత్రాంగం

వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని, అవినీతి, మద్యం, ఇసుక, మాదకద్రవ్యాలతో రాష్ట్రాన్ని దోచుకోవడమే లక్ష్యంగా ఆ పార్టీ ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి విమర్శించారు. 'నిజయం గెలవాలి' యాత్రలో భాగంగా ఆమె గురువారం ఏలూరు, కృష్ణా జిల్లాలో పర్యటించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆమె పరామర్శించారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లిలో బెజవాడ రామారావు, ఆగిరిపల్లిలో పల్లగాని చంద్రయ్య, కలవకొల్లు శ్రీరాములమ్మ, నూజివీడు మండలం గొల్లపల్లిలో వెనిగళ్ల పూర్ణచంద్రయ్య కుటుంబాలను పరామర్శించారు. కృష్ణా జిల్లా గుడివాడ మండలం మోటూరులో గుండెపోటుతో మృతి చెందిన యార్లగడ్డ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి

ఏలూరు జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన భువనేశ్వరి

ఓదార్చారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, నిజం గెలవాలన్నా చంద్రబాబును గెలిపించుకోవాలని కోరారు.

నరసాపురం ఎంపి సీటు నాదే

- ఎంపి రఘురామకృష్ణంరాజు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరపున నరసాపురం ఎంపి అభ్యర్థిగా తానే పోటీ చేస్తానని, త్వరలోనే దీనిపై ప్రకటన వస్తుందని నరసాపురం ఎంపి కనుమూరి రఘురామకృష్ణంరాజు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం విచ్చేసిన ఆయన తన నివాసంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కూటమి అభ్యర్థుల జాబితాలో తన పేరు లేకపోవడంపై ఈ ప్రాంత ప్రజలు విస్మయానికి గురయ్యారన్నారు. త్వరలోనే తన పేరు కూటమి నేతలు ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎవరికీ భయపడలేదని, తన ఒక్కడికే భయపడ్డారని అన్నారు.

ప్రస్తుతం ఈ ప్రాంతంలోని తన స్నేహితులను కలుస్తున్నానని, టికెట్ వచ్చిన వెంటనే ప్రచారంలో ఉంటానని తెలిపారు. తనకు సీటు రాకుండా జగన్ అన్ని ప్రయత్నాలూ చేస్తున్నారని ఆరోపించారు.

మేయర్ పదవిస్తామని ఎమ్మెల్యేనే హామీ ఇచ్చారు

- కార్పొరేటర్లు అన్నా సంధ్య, అనిత

ప్రజాశక్తి - మంగళం (తిరుపతి)

ఏనాడూ మేయర్ పదవి కోసం ఎవరి ఇంటి గడప తాము తొక్కలేదని, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తమ ఇంటికి వచ్చి మేయర్ పదవి ఇస్తామని చెప్పారని తిరుపతి 48, 49 డివిజన్ల కార్పొరేటర్లు అన్నా అనిత, అన్నా సంధ్యా యాదవ్ అన్నారు. ఇవేమీ తెలియని వైసిపిలో కొందరు నాయకులు నోటికొచ్చినట్లు విమర్శించడం తగదని అన్నారు. వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తిరుపతి ప్రెస్ క్లబ్‌లో గురువారం ప్రకటించారు. తమ తండ్రి అన్నా రామచంద్రయ్యను ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం పట్ల తీవ్ర మనస్తాపం చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నామన్నారు. ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేసి విమర్శలు చేయడం ఇకనైనా మానుకోవాలని కోరారు. అన్నా రామచంద్రయ్య మాట్లాడుతూ తన బిడ్డకు మేయర్ పదవి ఇస్తానని ఎమ్మెల్యే భూమన హామీ ఇచ్చే సమయంలో పట్టణ అధ్యక్షులు పాలగిరి ప్రతాపరెడ్డి, సిద్ధారెడ్డి కూడా ఉన్నారన్నారు. వారు మీడియా ముఖంగా వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తన కుమార్తెలపై ఆరోపణలు చేస్తే కార్పొరేటర్ల పదవులకూ రాజీనామా చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఇకనైనా ఇలాంటి బురదజల్లే నిరాధార ఆరోపణలు మానుకోవాలని, లేకుంటే వాస్తవాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

రమేష్ భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న సిపిఎం, వ్యకాసం నాయకులు (ఇన్‌సెట్‌లో రమేష్ (ఫైల్))

రోడ్డు ప్రమాదంలో సత్యసాయి జిల్లా వ్యకాసం నాయకుడు మృతి

ప్రజాశక్తి-చిలమత్తూరు

రోడ్డు ప్రమాదంలో శ్రీసత్యసాయి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమేష్ (40) మరణించాడు. ఈ నెల 19న ఆయన ద్విచక్రవాహనంలో వెళ్తూ ప్రమాదవశాత్తు కిందపడ్డారు. చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మరణించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. శ్రీ సత్యసాయి జిల్లా నల్లచెరువు మండలం ఓరువాయి గ్రామానికి చెందిన రమేష్.. సిపిఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘంలో జిల్లా కోశాధికారిగా ఉన్నారు. ఈ నెల 19న ఆయన తన స్వగ్రామం నుంచి నల్లచెరువుకు ద్విచక్రవాహనంలో వెళ్తుండగా మార్గమధ్యంలో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు బెంగుళూరుకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.పరిస్థితి విషమించి బుధవారం అర్ధరాత్రి మరణించారు. రమేష్ భార్య కూడా మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పేదలు, రైతు కూలీల కోసం చేసిన భూ స్వాధీనం ఉద్యమాల్లో ఆయన ముందుండి పోరాటం సాగించారు. పాత్రికేయునిగా కూడా పనిచేసి ప్రజా సమస్యలపై కథనాలను రాశారు.

సిపిఎం, ప్రజాసంఘాల నేతల నివాళి

రమేష్ మృతి విషయం తెలుసుకున్న సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు ఆయనకు నివాళి అర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, వ్యకాసం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్, పెద్దన్న తదితరులు ఓరువాయి గ్రామానికి వెళ్లి రమేష్ భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు. గురువారం సాయంత్రం రమేష్ అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు.

వివేకాను హత్య చేసిన వ్యక్తికి సునీత మద్దతు

- ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప

వివేకానందరెడ్డిని హత్య చేసిన వ్యక్తికి సునీత మద్దతు ఇవ్వడం బాధాకరంగా ఉందని కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ జిల్లా వైసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివేక హత్య వెనుక ఎవరున్నారనేది అందరికీ బాగా తెలుసన్నారు. స్వయంగా హత్య చేశానని దస్తగిరి ఒప్పుకున్నాడని గుర్తుచేశారు. నేరుగా తానే చంపాను అంటున్న వ్యక్తికి మద్దతు ఇచ్చి బెయిల్ కూడా ఇప్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. టిడిపి ప్లాన్‌తోనే వివేకా హత్య జరిగిందని ఆరోపించారు. దస్తగిరికి బెయిల్ రావడానికి టిడిపి ప్రమేయం కూడా ఉందన్నారు. టిడిపికి జనసేన, బిజెపితో ప్రత్యక్షంగా పొత్తు, పరోక్షంగా కాంగ్రెస్‌తో బాబుకు పొత్తుందన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైన వెసిపిని ఏమి చేయలేరని తెలిపారు. సమావేశంలో వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

'వివేకా' హంతకులకు జగనే రక్షకుడు

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డిని హత్యచేసిన వారిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రక్షిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వివేకాను చంపిన హంతకులు జగన్ పక్కనే ఉన్నారనే విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. చంద్రబాబు గెలిస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని సిఎం జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వీటిని ప్రజలు నమ్మొద్దని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్ కోరారు. సిఎం క్యాంపు కార్యాలయం నుంచి వెళ్లిన కంటెయినర్‌లో ప్యాంట్రీ అని సజ్జల అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ఎపిఎమ్‌డిసి అసిస్టెంట్ మేనేజరు పి హేమంత్‌కుమార్ రెడ్డి ప్రజా సొమ్మును వేతనంగా తీసుకుంటూ వైసిపి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి షరీఫ్ లేఖ రాశారు.

తిరుపతి కలెక్టరుపై చర్యలు తీసుకోవాలి : కూటమి నేతలు

పెద్దయెత్తున వైసిపి తాయిళాలు బయటపడినా చూసీచూడనట్లు వ్యవహరించిన తిరుపతి జిల్లా కలెక్టరుపై చర్యలు తీసుకోవాలని టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు.. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు. శ్రీకాళహస్తిలో గోడౌన్ గుట్టు రట్టు చేసినా కలెక్టరుకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. మీనాను కలిసిన వారిలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఆ పార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, బిజెపి నేతలు పార్థసారథి, పాతూరి నాగభూషణం, జనసేన నేతలు చిల్లపల్లి శ్రీనివాసరావు, బేతపూడి విజయ్ శేఖర్ తదితరులు ఉన్నారు.

పిజిఐఎం నుంచి రిటైర్మెంట్ ఫండ్ ఆవిష్కరణ

ముంబయి : పిజిఐఎం ఇండియా మ్యూచువల్ ఫండ్ సంస్థ కొత్తగా రిటైర్మెంట్ ఫండ్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఈ ఫండ్ ఐదేళ్ల లేదా పదవీ విరమణ వయస్సు వరకు లాక్-ఇన్ పిరియట్ కలిగి ఉంటుందని పేర్కొంది. ఏప్రిల్ 09 వరకు తెరిచి ఉంచబడుతుందని ఆ సంస్థ తెలిపింది. ఈ నిధులను బిఎస్ఇలోని 500 సూచీల్లో పెట్టుబడిగా పెట్టనున్నట్లు పేర్కొంది.

అంబానీ, అదానీ తొలిసారి జట్టు

- అదానీ పవర్ ప్రాజెక్ట్‌లో రిలయన్స్‌కు 26% వాటా

న్యూఢిల్లీ : భారత కార్పొరేట్ దిగ్గజాలు, ఇప్పటి వరకు ప్రత్యర్థి కుబేరులుగా కనబడుతున్న అంబానీ, అదానీలు తొలిసారి జట్టు కట్టారు. గౌతం అదానీకి చెందిన మధ్యప్రదేశ్ పవర్ ప్రాజెక్ట్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ 26 శాతం వాటాను సొంతం చేసుకుంది. అదానీ పవర్ లిమిటెడ్‌కు చెందిన పూర్తి అనుబంధ సంస్థ అయిన మహాన్ ఎనర్జెన్ లిమిటెడ్ (ఎంఇఎల్)లో రిలయన్స్ 5 కోట్ల ఈక్విటీ షేర్లను రూ.10 ముఖ విలువతో తీసుకోవడం ద్వారా 26 శాతం వాటాను పొందింది.. అదే విధంగా క్యాప్టివ్ ఉపయోగం కోసం 500 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోనుంది. ఇందుకోసం ఇరు సంస్థల మధ్య కీలక ఒప్పందం జరిగినట్లు ఆ సంస్థలు గురువారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చాయి. "అదానీ పవర్ లిమిటెడ్‌కు చెందిన ఎంఇఎల్‌తో రిలయన్స్ ఇండస్ట్రీస్ క్యాప్టివ్ యూజర్ కింద 500 మెగావాట్ల కోసం 20 సంవత్సరాల దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకుంది. ఎలక్ట్రిసిటీ రూల్స్ 2005 పాలసీ ప్రకారం ఈ నిర్ణయం జరిగింది." అని అని అదానీ పవర్ తన ఫైలింగ్‌లో తెలిపింది.

గుజరాత్‌కు చెందిన అంబానీ, అదానీలు ఇద్దరు తరచూ మీడియాలో ఒకరిపై ఒకరు పోటీ పడుతున్నట్లు కనిపిస్తుంటారు. సంపద ఆర్జనలో ఆసియాలో ఒకరిపై ఒకరు పోటీపోటీగా వ్యవహరిస్తున్నట్లు బయటికి కనిపించినప్పటికీ.. అంతర్గతంగా వీరిద్దరి మధ్యలో చాలా సక్యత ఉందని తాజా ఒప్పందం సహా పలు ఘటనలు రుజువు చేస్తున్నాయి. చమురు, గ్యాస్, రిటైల్, టెలికాం తదితర రంగాల్లో అంబానీ ఆదిపత్యం కలిగి ఉన్నారు. విమానాశ్రయాలు, బొగ్గు, మైనింగ్, మౌలిక వసతులు తదితర రంగాల్లో గుత్తాదిపత్యం కలిగి ఉన్నారు. ఇరువురు క్లీన్ ఎనర్జీ వ్యాపారంలో తప్పా మరే వ్యాపారాల్లోనూ పెద్దగా పోటీపడటం లేదు.

5జి స్పెక్ట్రం వేలంలో అదానీ గ్రూపు దరఖాస్తు చేసుకున్నప్పుడూ.. ఇరువురి మధ్య తీవ్ర పోటీ నెలకొనునుందని అందరూ భావించారు. కానీ అంబానీలా కాకుండా, అదానీ 26 గిగాహెడ్జ్ బ్యాండ్‌లో కేవలం 400 మెగాహెడ్జ్ స్పెక్ట్రమ్‌ను మాత్రమే కొనుగోలు చేశారు. ఇదీ అదానీ కంపెనీల సొంత అవసరాలకు వినియోగించుకోవడానికి మాత్రమే. 2022లో ఎన్‌డిటివిని అదానీ స్వాధీనం చేసుకున్న సమయంలో ఇందులో అంబానీకి ఉన్న స్వల్ప వాటాలను అదానీకి స్వాధీనం చేయడం ద్వారా విక్రయ ప్రక్రియను సులభతరం చేశారు. మరోవైపు ఈ నెల ప్రారంభంలో జామ్‌నగర్‌లో అంబానీ చిన్న కుమారుడు అనంత్ ప్రీ వెడ్డింగ్ వేడుకలకు అదానీ కూడా హాజరయ్యారు. తాజా ఒప్పందం కార్పొరేట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశం అవుతోంది.

HDFC BANK We understand your world

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

40-5-4ఎ, 3వ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, టిఫిల్ రోడ్, విజయవాడ-520010.

డిమాండ్ నోటీసు

లీగల్ కేస్ ఐడి : 85810069/SARFA_ESI/07122023/D10720/2

టు,

1. శ్రీ.విజయదుర్గా మోటార్స్, దీని ప్రొప్రైటర్, శ్రీ.మోహన్‌బాబు దేవరశెట్టి ద్వారా ప్రాతినిధ్యం, ఎస్.నం.281, వినాయక నగర్, విజయదుర్గా గుడి వద్ద, కడప, ఆంధ్రప్రదేశ్-516002. (రుణగ్రహీత)

2. శ్రీ.మోహన్‌బాబు దేవరశెట్టి, తండ్రి. చిన్న వీరయ్య దేవరశెట్టి, 75-11-4, విజయదుర్గా కాలనీ, కడప, ఆంధ్రప్రదేశ్-516004. ఇక్కడ కూడా : శ్రీ.మోహన్ బాబు దేవరశెట్టి, తండ్రి. చిన్న వీరయ్య దేవరశెట్టి, డో.నం.283/10,12, గోవిందంపల్లి, కడప-తిరుపతి ఎన్‌హెచ్ రోడ్డు, ఓబులవారిపల్లి మండలం, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516108. ఇక్కడ కూడా : శ్రీ.దేవరశెట్టి మోహన్‌బాబు, తండ్రి. దేవరశెట్టి చిన్న వీరయ్య, 38/2873, రామ కృష్ణ నగర్, చిన్న చౌక్, కడప, ఆంధ్రప్రదేశ్-516 002. (సహ రుణగ్రహీత మరియు తనఖాదారు)

3. శ్రీ.రెడ్డయ్య దేవరశెట్టి, తండ్రి.చిన్న వీరయ్య దేవరశెట్టి, 75-11-4, విజయదుర్గా కాలనీ, వినాయ నగర్, కడప, ఆంధ్రప్రదేశ్-516002. ఇక్కడ కూడా: శ్రీ.రెడ్డయ్య దేవరశెట్టి, తండ్రి. చిన్న వీరయ్య దేవరశెట్టి, డో.నం.283/10,12, గోవిందంపల్లి, కడప-తిరుపతి ఎన్‌హెచ్ రోడ్డు, ఓబులవారిపల్లి మండలం, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516108. ఇక్కడ కూడా : శ్రీ.దేవరశెట్టి మోహన్‌బాబు, తండ్రి. దేవరశెట్టి చిన్న వీరయ్య, 38/2873, రామకృష్ణ నగర్, చిన్న చౌక్, కడప, ఆంధ్రప్రదేశ్-516 002. (సహ రుణగ్రహీత మరియు తనఖాదారు)

4. శ్రీ.విజయదుర్గా మోటార్, దీని పార్టనర్లు, శ్రీ.రెడ్డయ్య మరియు మోహన్‌బాబు దేవరశెట్టి ద్వారా ప్రాతినిధ్యం, ఎస్.నం.281, వినాయక నగర్, విజయదుర్గా గుడి వద్ద, చిత్తూరు- కర్నూలు హైవే రోడ్డు, కడప, ఆంధ్రప్రదేశ్-516002 (సహ రుణగ్రహీత)

డియర్ సర్/మేడం,

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ద్వారా మీకు ఖాతా నం.1) 85810069 తేదీ: 16-02-2024, క్రింద తదుపరి వడ్డీతో 03.03.2023 నాటికి బ్యాంకుకు బాకీగా **రూ.3,97,22,899.00/- (మూడు కోట్ల తొంభై ఏడు లక్షల ఇరవై రెండు వేల ఎనిమిది వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** లుగా ఉన్నాయి.. అనేక పర్యాయాలు కోరినప్పటికీ, మీరు మీ ఖాతాలో బకాయి మొత్తాలకు ఏదేని నగదును చెల్లించలేదు. అందుకు ఏదైతే బ్యాంకు బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు డిఫాల్టిచెందినందున, ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతా ఎన్‌పిఏ గా వర్గీకరించబడినది. నేను సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్